# నా పాట

బాబుని, నిద్రపుచ్చి రేడియో పెట్టాను.

"రా వేలరా ! ఓ మురళీ క్రిష్ణా
జాలమేలరా, నా ముద్దుల క్రిష్ణా"

నా కిష్టమైన పాట, మురళీధరుని, మోహన గీతిక. అబ్బ ! ఎన్నాళ్లకి విన్నాను ! నా ప్రాణమైన పాట. మనస్సు. ఎంతో ఆనందంగా వుంది.

పాటని గుర్తు చేసుకుంటూ, నేను కూడా గొంతు కలిపాను.

"వేచి వేచి నీకై ఎద బెదరినదో ఈ,
చూచి చూచి నా కన్నుల నీరు నిండినదో
ఈ"...

కా...నీ జీరవోయిన నా గొంతు కలవ లేదు. అపశృతులు పలికిన నా కంఠం పాటతో సాగలేదు, నేను పాడలేకపోయానా ? నిజమేనా ఇది ? ఆ నాడు, నేను స్కూల్లో పాడితే ఫస్ట్ ప్రైజ్ వచ్చి, అందరూ ఎంతగానో మెచ్చుకున్న ఈ పాటను, ఈనాడు ఏమాత్రం పాడ లేకపోయాను. ఇక పాడలేనా ? ఇంతేనా ? భగవాన్ ! నా కళ్లల్లో నీళ్లు తిరిగినయ్.

శుక్రవారంపూట ఏమిటీ కన్నీళ్లు? మనస్సు హెచ్చరించింది. కానీ నా వేదన, నా క్షోభ కన్నీళ్ళ నాపలేకపోయినయ్. నా మదిలో ఏవేవో చోటు చేసుకుంటున్నయ్. ఎన్నెన్నో తలపులకు వస్తున్నయ్.

చిన్నప్పటినుంచీ సంగీతమన్నా, పాటన్నా ప్రాణం ఇచ్చేదాన్ని. నాన్నగారు నా శ్రద్ధను చూచి సంగీతం నేర్పించారు. ఏమిటో ఆ పాడుకునేటప్పుడు సర్వం మరచి అలా నా పాటలో లీనమయ్యేదాన్ని. ఏవో లోకాల్లోకి తేలిపోయేదాన్ని.

ఒక్క రోజు పాడుకోపోతే అన్నంకూడా సయించేదికాదు. చల్లటి సంధ్యావేళ కమ్మగా గొంతెత్తి పాడుకుంటూ పాటలోని అందాన్ని ఆనందంగా అనుభవిస్తూవుంటే...

ఒహో ! ఇంతకంటే ఇంకేం కావాలి ?
ఇంత ఆనందం ఇంకెందులో వుంది ?

నా పాట, నా కంఠం, నా రాగంలోవున్న అందం, దేనిలో దొరుకుతుంది ? నాకెంతో గర్వంగా ఉండేది, నా పాటను తలుచుకున్నప్పుడల్లా.

అలాగే 4 సంవత్సరాలు కాలాగమనం తెలీకుండా సంగీతంలో, పాటల్లో క్షణాలుగా గడిపేశాను. నాకీ లోకంలో అత్యంత ప్రియమయినవి నా వీణ, నా పాట. నాకంటే నా ప్రాణంకంటే ఎక్కువ.

ఎక్కడికి వెళ్ళినా, ఎవరన్నా "పాట పాడవూ" అని మనసారాఅడిగితే ఎంత పొంగిపోయేదాన్నో ! అంతే ! గొంతెత్తి హాయిగా ప్రశాంతంగా పాడేదాన్ని. అలా ఎన్ని పాటలు పాడినా, ఎంత సేపు రాగాన్ని ఆలపించినా, ఇంకా పాడాలనే ఉండేది. నాపాటని ప్రేమించే వాళ్ళంటే నా కభిమానం.

ఒకసారి స్నేహితురాళ్ళంతా చేరి, పాట పాడమని ఎంతో అడిగారు. నా కత్యంత ప్రియమైన ఆనందభైరవి రాగంలో ఎత్తుకున్నా. సెలయేరులా సాగిపోతోంది నాపాట. నా మనస్సు నా పాటలో లీనమయిపోయింది. నా పాటలో వున్న ఏ అద్భుతశక్తి నన్ను మైమర

పించేలా చేసిందో కానీ నా పాట ఎవరూ వినటంలేదు.

మాటల్లో, కబుర్లల్లో మునిగిపోయారు. నేను పాట ఆపానన్న సంగతి ఎవ్వరికీ తెలీదు. నాకు కోపం, దుఃఖం ముంచుకు వచ్చినయ్. అంతగా అడిగినవాళ్ళు ఎందుకు వినటంలేదు! ఏం! నా పాట బాగాలేదా! ఇష్టంలేనప్పుడు ఎందుకు కోరాలి? ఛీ! ఏంమనుష్యులు. ఆ రోజే ఒక నిశ్చయానికి వచ్చాను.

నా మనస్సు అర్థంచేసుకుని, నా పాటని ప్రేమించి, మనసారా ఆలకించే వాళ్ళ దగ్గరే పాడాలి; అంతే.

ఆరోజు నన్ను చూడటానికి వస్తున్నారు. నా ఆలోచన ఏం బట్టలు వేసుకుందామనికాదు. పాట పాడమంటారు. ఏంపాట పాడాలి? కాంభోజిరాగంలో పాడనా? వుహూ మరీ గంభీరంగా వుంటుంది. అలాటప్పుడుకాదు. పోనీ

అడిగావ్? సినిమా పాటలు వింటాడు" అని వెళ్ళిపోయింది.

నాకా సమాధానం ఏమాత్రం సంతృప్తిని ఇవ్వలేదు. మనస్సంతా అల్లకల్లోలంగా, ఏదో చిరాగ్గా వుంది.

మా మొదటి రాత్రే శ్రీవార్ని అడిగిన మొదటి ప్రశ్న అదే. "మీకు నా పాట బాగా లేదా? మీకు పాటలంటే ఇష్టంలేదా?" ఆతృతతో ఎదురు చూశాను సమాధానంకోసం.

"ఏమో సుజా ఆరోజు నేను పాటంతా సరిగ్గా వినలేదు. ఈసారి విన్నప్పుడు చెపుతాలే. ఇక పోతే ఇష్టం సంగతంటావ్! సంగీతంమీద శ్రద్ధ నా కెప్పుడూలేదు. ఏదో అప్పుడప్పుడు సినిమా పాటలు వింటానంతే" శ్రీవారి సమాధానం, నా గుండెల్లో ఎంతో బరువుగా ఏదో బాధను నింపేసింది. ఆపుకుందామని ఎంత ప్రయత్నం చేసినా ఆగలేదు కన్నీళ్ళు.

## "శా ర దా రా ణి"

'సరస సామదాన' కృతిపాడనా! ఏమో నాకు అదికూడా ఆ క్షణాన నచ్చలేదు. మరి! ఆరోజల్లా సతమతమయినా నాకు సరిఐనరాగం, పాట మదిలో మెదలనేలేదు. కారణం? నాకన్నీ ఇష్టమైనవే అవటానా లేక ఆ సమయంలో ఆనందంతో మూగవోయిన నా హృదయం పాడటానికి అంగీకరించదనా? ఏమో. చివరికి వాళ్ళు రానేవచ్చారు. నా గుండె వేగంగా కొట్టుకుంటోంది. నా చెవులు ఆత్రంగా వింటున్నాయ్ పాట పాడమంటారేమో అని.

అమ్మాయ్ నచ్చిందన్నారేకానీ పాట అడగనే లేదు. ఇంట్లోకి దిగులుగా నడిచిన నన్ను చూసి అర్థం చేతకలేకపోయినా రెవరూ.

పెళ్ళిలో పాట పాడానుకానీ శ్రీవారు సంతుష్టులైనట్టు నా కనిపించలేదు. ఏదో బాధ మనస్సంతా ఆవరించింది. మా ఆడబిడ్డని అడిగాను ఆత్రాన్ని అణుచుకోలేక.

"మీ అన్నయ్యకి పాటలంటే ఇష్టంలేదా?"

ఒకసారి నా ముఖంలోకి చూసి "ఏం అలా

మా వైవాహికజీవితం ఎంతో ఆనందంగా గడచిపోతోంది. శ్రీవారికి నేనంటే ఎంతో ఇష్టం. ప్రాణసమానం. కానీ నా గుండెల్లో ఏదో బాధ. పున్నమినాటి వెన్నెల విరిసిన పుష్పంలా, వికసించిన మనస్సులా, తెల్లని మల్లెల పానుపులా డాబామీద వుంటే, అలాగే ఆ వెన్నెల్లో ఎంతసేపో కూర్చునేదాన్ని. వాలు కుర్చీలో కూర్చుని శ్రీవారు, ఏవో కబుర్లు చెపుతూంటే, ఆ అందమైన వాతావరణానికి అనుగుణంగా వుండాలి. అంటే...చటుక్కున మదిలో మెదిలేది నా పాట. ఒక్కసారి ఈ సమయంలో గొంతెత్తి పాడుంటే... శ్రీవారు అడగరేం! వినేవాళ్ళు లేనప్పుడు ఎలాపాడను? నాకింక వెన్నెల్లో క్షణంకూడా కూర్చోబుద్ధి కాదు. కారణం శ్రీవారికి తెలీదు.

ఒకసారి అనుకున్నాను. మనసులో బాధ పడేకంటే వారితో చెపుదామని. అనుకోవట మేమిటి చెప్పానుకూడా, "సంగీతం రోజురోజుకీ మరచి పోతున్నా. వీణనిండా దుమ్ముపట్టింది.

రోజూ ఒక కృతి పాడించుకోరూ". మూడు నిముషాలు తరువాత సమాధానం వచ్చింది. "రేపటి నుంచీ రోజూ వింటాను సుజ" అని. అప్పుడు పాడమని అంటే నిజంగా సంతోషించేదాన్ని! మరునాటికోసం ఎంతగా ఎదురు చూశానో! సాయంత్రం చల్లటి సంధ్యవేళ డాబా మీద కూర్చున్నప్పుడు వీణ శృతి సరి చేసుకుంటూ, పెల్లుబికి వస్తున్న ఆనందంతో అడిగాను. "పాడనా?" అని.

అప్పుడు ఏమన్నారు?

"ఓ మరచిపోయాను. పాడుతా నంటావా? ఇప్పుడు మూడ్ లేదు. కబుర్లు చెప్పు సుజీ" అన్నారు.

వెచ్చటి కన్నీళ్ళు వీణ మీద పడ్డాయ్. నా అంతరంగాన్ని దాచటానికి ప్రయత్నించగలను కాని దానికి ప్రతిబింబంగా వుబికివస్తున్న ఈ కన్నీళ్ళని ఎక్కడదాచను? వుహూ... ఆయన కిష్టంలేదు నా పాట. మాటమాటకీ అడిగి నేను ఎందుకు బాధపడాలి? వుండనీ, ఇలాగే ఈబాధ ఈ ఆవేదన నా నరనరాల్లో ఇమిడిపోనీ...

లతా మంగేష్కర్ కంఠం తీగలా సాగుతూ హాయిగా వినిపిస్తోంది. శ్రీవారి గొంతు ఖంగున వినిపించింది. నా ఏకాగ్రతకి భంగం కలిగిస్తూ "చూశావా పాటంటే అలా వుండాలి. గొంతుకూడా చూడు ఎంత బావుందో"...నేను వినలేకపోయాను. మండిపోతుంది మనస్సు. "అవును. నేను లతలాపాడలేను. సుబ్బలక్ష్మిలా ఆలపించలేను. నా పాట నాది. నా కంఠం నాది. మీరెప్పుడయినా పాడించుకుంటూవుంటే, ఏ మాత్రం సాధనవున్నా ఇంకా చక్కగానే పాడేదాన్ని. కానీ ఏడాది కోనాడు, ఏదో పాట అందుకోబోతే, మొదలు చివరాకూడా గుర్తు రావు. ఏలా పాడను నేను! ఎవరూ వినరే నా పాట?" వెక్కి వెక్కి ఏడ్చాను. మన సారా పాట పాడుకోవడంలో ఎంత తృప్తి, ఆనందం వున్నయ్యో. పాట వచ్చికూడా, పాడుకోలేపోతే, అంత దుఃఖం, బాధ వుంటయ్యని నా కప్పుడే తెలిసింది. ఎందుకు నేర్చుకున్నాను నేను? మరచిపోదామన్నా సాధ్యం కావడం లేదు. అనుక్షణం నా మనస్సులో ఓ ముల్లులా గుచ్చుకుంటోంది నా పాట, నా పాటగా ఎంతగా ప్రేమిస్తానో నాకు తెలుసు. నా పాట నాకు ప్రాణం కంటే ఎక్కువే. ఎలా పాడుతున్నాను? ఎవరినన్నా ఆకర్షిస్తోందా? అన్నప్రశ్న నా కనవసరం. నా పాట నాకిష్టం. మనసంతా బాధతో కుమిలిపోతున్నప్పుడు, నన్ను లాలించి ఓదార్చేది నాపాట. నా కత్యంత ఆత్మీయులాలు నాపాట. ఎన్ని ఆశలు నా పాట మీద పెట్టుకున్నాను. కానీ ఒక్కరోజుకూడా తలచుకోటంలేదు. ఒక్క క్షణంకూడా పాడుకోటంలేదు. నా పాటకీ, నా గానానికీ నేను అన్యాయం చెయ్యటంలేదూ...!

సంగీతం నేర్చుకున్న ప్రతివాళ్ళూ ఇంతగా ప్రేమిస్తారా? వాళ్ళ పాటల్ని ఇంతగా ఆరాధిస్తారా? ఏమోకానీ, నాపాటకీ, నాకూ ఈ అవినాభావ సంబంధ మేమిటో కానీ నా కెంతకీ అర్థంకాదు. ఎంత సంతోషంలో వున్నా, ఏదో బాధగావున్నా ఒక్కసారి పాట పాడుకుంటే! అనిపిస్తుంది.

భగవంతునిపై మనస్సు లగ్నంకావాలంటే, మనస్సు ప్రశాంతంగా వుండాలి. సర్వం

---

( 93 వ పేజీ తరువాయి )

పిచ్చివాడనీ అందువల్ల నేరం చేసినట్లు కాదనీ తీర్పు యివ్వబడింది. తర్వాత అతను జీవితాంతం "పిచ్చాసుపత్రి"లోనే ఉన్నాడు. 1861 లో చచ్చిపోయాడు.

అమెరికన్ ప్రెసిడెంట్ మీద ఇట్లా మొట్ట మొదట హత్యా ప్రయత్నం జరిగింది. అమెరికా ప్రెసిడెంట్ పదవి ఎంత ప్రమాద భరితమో. దినదిన గండమో అందరికీ బాగా తెలిసివచ్చింది. ముగ్గురు అమెరికా ప్రెసిడెంట్ల హత్యల తరువాత, సీక్రెట్ సర్వీస్ రక్షణలు ఆ తర్వాత ప్రసిడెంట్లకి వచ్చాయి. 1901లో ప్రసిడెంట్ మెకెన్లీ హత్య జరిగిన తర్వాత హత్య చేస్తాననే బెదిరింపు అయినా, హత్యా ప్రయత్నమైనా శిక్షార్హమనే చట్టం వచ్చింది.

## వచ్చే సంచికలో "అబ్రహాం లింకన్" గురించి

మరిపించి నా మనస్సుని దేవునిపై లగ్నం చేయించే నా పాట గొప్పది కాదని ఎలా అనుకోను?

శ్రీరామనవమి రోజు తూర్పు తెల్లవారక ముందే లేచి తలారా స్నానంచేసి, రాముని ముందు మోకరిల్లి, సీతా రాముల మీద నా కొచ్చిన కీర్తనలన్నీ పాడాను. అంత సేపూ నన్ను నేను మరిచిపోయాను. నా మనస్సు ఎంతో ఏకాగ్రతతో రామునిపైనే నిలిచింది.

ఒక్కోపాట ఒక్కో పువ్వై రాముని పాదాల చెంత వుంచాను. ఆ రోజు నే నెన్నటికీ మరిచి పోలేను. ఎంత ఆనందం! ఎంత ప్రశాంతంగా వుంది మనస్సు!

నా పాటతో భగవంతుని ధ్యానించటంలో ఎంత సంతోషం వుందో నా కీనాడు తెలిసింది. నాకు భక్తిని నేర్పించిన పాట నా మనస్సు దేవునిపై లగ్నం చెయ్యగలిగే శక్తి ఒక్క నా పాటకే వుంది. కన్నీళ్ళు జలజలా రాలుతున్నా నా పాటకి ఏమాత్రం అడ్డు రాలేదా రోజు.

ఆ రోజు ఆ అనుభూతి ఎలా మరువగలను నేను? ఎవరన్నా మర్యాదకోసం, సభ్యతకోసం పాట అడిగితే ఎలా పాడను? బలవంతాన గొంతు లేస్తుందా? వసంత యామిని అరుదెంచనిదే కోకిల తన కంఠం విప్పి హాయిగా పాడలేదు. నా పాటని హృదయ పూర్వకంగా విని సంతోషించేవారు లేనిదే, ఎలా పాడగలను? నాకు సాధనం కాదు. కాలం గడుస్తూనే వుంది. పెళ్ళికాక ముందు ఎన్ని వూహలలో పరుగు లెత్తాను! నా పాటకి జీవం పోసి, నా గానానికి మెరుగులు దిద్దేవారే నాకు భర్త కావాలి. ప్రశాంత సంధ్యవేళ, చల్లటి పిల్లవాయువులు, మెల్లగా వీచే వేళ, ఏకాంత ప్రదేశంలో శ్రీవారి తల నా ఒళ్ళో పెట్టుకుని పడుకుంటే, హాయిగా, ఆనందంగా నా ప్రియమైన రాగం ఎత్తుకుంటే, కలిగే సంతోషం కోసం ఎంత ఎదురు చూశాను? కానీ నన్ను ప్రేమిస్తారు కానీ, నా పాటని ప్రేమించటం లేదు. నా అందాన్ని అభిమానిస్తారు కాని నా పాటలో వున్న అందాన్ని తెలుసుకోలేక పోయారు. ఎవరో అయితే నే నింత బాధపడక పోదును.

కానీ నా సర్వస్వం, నా జీవిత పుష్పా అంకితంగా తీసుకున్న హృదయేశ్వరులు ఈ విషయంలో నన్ను ఏమాత్రం అర్థం చేసుకోలేకపోయారంటే నా హృదయం ప్రశాంతంగా ఎలా వుంటుంది? నా పాటని నేను మరచి పోలేక పోతున్నా. అనుక్షణం నా మదిలో మెదులుతూనే వుంది.

ఒక్క దాన్నే కూర్చుని పాడుకోలేను. బూజుపట్టిన వీణని దులుపుదామంటే బుద్ధి పుట్టదు. ఏదో నిరాశగా, నిర్లిప్తతగా అనుకుంటాను. ఎందుకు ఎవ్వరూ వినని నా గానం? అడవిన కాచిన వెన్నెలలా.

బాబు పుట్టిన తర్వాత, వాడి అమాయక బోసినవ్వుచూస్తూ, మూలపడిన నా కోరికను, ప్రేమగా వెల్లడించాను. "ఏరా బాబూ, నాన్న గారు నా పాట వినరు. మరి నువ్వు రోజూ నాచేత పాట పాడించుకోవూ! "అమ్మా పాట పాడవూ!" అని ప్రేమమీర అడగవూ" నా కళ్ళల్లో నీళ్ళు నిండినయ్. అర్థంకాని బాబు నవ్వుతున్నాడు. ఆ నవ్వు ఆ నిర్మలమైన నా కేదో ఆశనికలిగించింది. నిజంగా బాబు నాపాట వింటాడా! "అమ్మా పాట పాడమ్మా! అని లాలనగా అడుగుతాడా! అబ్బ తలచుకుంటేనే ఆనందంగా వుంది. బాబు అడిగినరోజు ఇంకా ఎంత ఆనందం కలుగుతుందో తట్టుకో గలదా ఈ హృదయం? నా ఆలోచన, ఆశ నాకే నవ్వు తెప్పించినయ్. సంగీతం నేర్చుకునే టప్పుడు, అందరూ నా పాట వినాలనీ, మెచ్చుకోవాలనీ అనుకునే దాన్ని. పెళ్ళయాక శ్రీవారు వింటే చాలు. నాకింకేమీ అక్కరలేదు. అంతకంటే ఇంకేవీ ఆనందాన్ని ఇవ్వవు అని వేదన పడేదాన్ని. ఇప్పుడో! బాబు, చిన్నారి నాబాబు పెద్దయి పాతపడిన నాపాట, జీవంలేని నాపాట, అపశృతులు పలుకుతున్న కంఠంతో, శృతిలేని వీణతో, బరువెక్కిన హృదయంతో పాడాలని అడగాలని ఆశపడుతున్నా, మానవుల మనస్సులెంత చిత్రమయినవి? ఆ రోజుకోసం ఎంతగా ఎదురు చూస్తున్నానో! కా...నీ... బాబుకూడా వాళ్ళనాన్నలా... భగవాన్! బాబు నాపాటని ప్రేమించాలి.

★